

శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

**వ్యవస్థాపకులు:**
శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

**నేపథ్యం: గురుపూజ**
సంపుటి: 03 | సంచిక : 10 | 09-Mar-2020

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా భోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు భోదించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

**<u>గమనిక</u>** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

## శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం

శ్రీ సుబ్బరామయ్య సార్ పూజ చేసిన విధానం ఈ ప్రవచనం లో పొందుపరచబడినది:
http://saimastersevatrust.org/Speeches/Caset1_Sirpuja_A.mp3
http://saimastersevatrust.org/Speeches/Caset1_Sirpuja_B.mp3

**ధ్యాన మూలం గురోర్మూర్తి: | పూజా మూలం గురుర్ పాదం ||**

**మంత్ర మూలం గురుర్ వాక్యం | మోక్ష మూలం గురుర్ కృపా||**




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఓం

## పూజ ఎందుకు చేయాలి ?

శ్రీ దర్గా స్వామి పుస్తకం ముందుమాట లో శ్రీ సర్ మహాత్ములు గొప్పతనం తెలిసి, వారు భక్తులకు ఇచ్చిన అనుభవాలను స్మరించుకొని చేసే నమస్కారానికి విలువ ఎంతో ఎక్కువ అంటారు. అలానే శ్రీ మాస్టారు, సాయిలీలామృతంలో ఉపోద్ఘాతంలోనే శ్రీ సాయి తనకు చేసిన మేలు స్మరించడం గురుస్తుతి తోనే ఆరంభం చేస్తారు.

పూజ అంటే గురువును స్తోత్రాలు స్తుతించడం, భట్రాజు పొగడ్తలాంటిదే కదా అనే భావంఉన్న శ్రీ సార్ చే శ్రీ భరద్వాజ మాష్టారు పూజ చేయించి దాని విలువ తెలుపుతారు. స్వామి దివ్య స్థితి హృదయగతం అయిన శ్రీ సార్ వెంకయ్యస్వామి పూజావిధానం ముందుమాటలో పూజ ప్రాముఖ్యం తెలుపుతూ "నిరంతరలౌకిక చింతనలో లగ్నమై మలినమైన మనస్సును, గురువు యొక్క స్థూల దివ్య స్థితుల చింతనపై రోజూ నిర్ణీత సమయంలో వినియోగిస్తే, ఆయన తత్వము-దివ్యత్వం హృదయగాతమై ఆనందోద్వేగంతో నిరంతర సద్గురు చింతనలో లగ్నం అవుతుంది" అని చెబుతారు. దానికి మార్గం రోజూ నిర్ణీతకాలంలో పూజ చేసుకోవటమే అని చెబుతారు.

అలానే శ్రీ మాష్టారు "సాయిసన్నిధి" పుస్తకం లో శ్రీ రాధాకృష్ణమాయి ఆచరణను చెబుతూ, శ్రీ సాయి ఎంతో దివ్యస్థితి కరుణ గల సామర్ధ్యగల సద్గురువు అయినా, బాహ్యమైన వారి చర్యలు, మనకవగతము కాని వారి వాక్యాలు మనను మరుగుపరచకుండా ఉండాలి అంటే వారు భక్తులకు అనుగ్రహించిన అనుభవాలను మననం చేసుకుంటూ, రోజూ వారికి భౌతికమైన పూజ, ఆరతులు, సేవ చేసుకోవడమే అని చెబుతారు. భౌతికమైన వారి పూజ,సేవ మన అహంకారాన్ని త్యజించి వారికి శరణాగతి చేయటానికే కాక, సద్గురువు వాక్యాలను మన స్వంత-పరిమిత యుక్తాయుక్త బుద్ధితో, వివేచనా తో ఆలోచన చేయటం మాని, ఆచరణతో మేలు పొందే మార్గంలో నడిపిస్తాయని గురుచరిత్ర లో భక్తుల అనుభవాలు తెలుపుతాయి.

భగవంతుడు కోరే కాలము, మనస్సు ఇవ్వటానికి, మనకు శరణాగతి- మానసిక పరిశుద్ధతకు పూజ ఉత్తమమైన మార్గం అనీ వీరి వాక్యాలు అన్ని తెలుపుతున్నాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## పూజ ఎలా చేయాలి ?

శ్రీ మాష్టారు "నాకుతెలిసినమాస్టారు" లో పూజ మూడు విధాలుగా జరుగుతుంది అని అవి "శారీరక పూజ, వాచకపూజ, మానసిక పూజ" అని తెలుపుతారు. మొదట నిర్ణీతకాలంలో మనం రోజూ పూజచేయటం ద్వారా శారీరక పూజ మొదలు పెట్టి, పూజావిధానం లో శ్రీ మాష్టారు వ్రాసిన షోడశోపచార పూజ, నామాలు ద్వారా వాచికపూజ శ్రద్ధగా చేస్తుంటే, మనమనస్సు ద్వారా పూజ చేయుటకు క్రమముగా మన మనస్సు శిద్ధం అవుతుందని ఎందరో సాధనతో మహాత్ములయిన వారి ఆచరణ తెలుపుతుంది.

శ్రీ మాష్టారు "సాయిలీలామృతం" ఉపోద్ఘాతం లో వివరించినట్లు శ్రీ సద్గురు జీవతవిధానం, భక్తులకిచ్చిన దివ్య అనుభవాల ద్వారా వారి దివ్యస్థితి హృదయగతం చేసుకుంటే, వారి దివ్యస్థితికి అబ్బురపడిన మన మనస్సు వారి పూజకు (స్మరణకు) సిద్ధం అవుతుందని, పూజ సార్ధకంగా జరుగుతుందని తెలుస్తుంది.

శ్రీ మాష్టారు పూజావిధానం వివరణలో అంతటా వ్యాపించి ఉన్న సద్గురును, మనం పూజ కూ, విగ్రహం లోకి ఆహ్వానించేది ఎలా? అవసరమేమి? అని, నిరాకారుడు, సర్వగతుడు అయిన భగవంతుడు భక్తులను ఉద్ధరించడానికి కరుణతో సాకరంగా అవతరించటమే కాక శ్రీ సాయి, స్వామి తనకు తన పటానికి భేదం లేదు అని ఎందరికో ఇచ్చిన అనుభవాలను గుర్తించుకొంటే మన ఎదుట వారే ఉన్న ఎరుక కలుగుతుందని చెబుతారు.

"ఆ ఎరుక నిలుపుకొని సర్వసమర్థుడు, కరుణామయుడు అయిన సద్గురువు మన ఇంటికి, ఎదుటకు వచ్చినప్పుడు సహజంగా పెద్దలకు చేసే ఉపచారాలను శ్రద్ధతో, ఆత్రతతో, భక్తితో చేయటమే షోడశోపచారాలతో వారికి పూజ చేయటం" అని శ్రీ మాస్టారు "పూజావిధానం" పుస్తకంలో చెబుతారు. శ్రీ సాయి కూడా పూజలోనైవేద్యం పెట్టడం మరచిన భక్తుని, శ్రీ స్వామి నిమ్మకాయ నైవేద్యం పెట్టిన భక్తుని హెచ్చరించిన సన్నివేశాల వంటివి గుర్తించుకొని శ్రద్ధతో చేయటం వల్ల మన పూజ సజీవమై హృదయస్థుడు, పటంలో ఆసీనుడు అయిన సద్గురువుకు అందుతుంది అని చెబుతారు.

శ్రీ సాయి వద్ద దివ్యనుభావాన్ని పొంది, అవిరామంగా ఎన్నో సంవత్సరాలు సాయి చరిత్ర సేకరణ, కూర్పు, అనుభవాల రచన వ్యాసంగం సాగించిన మాష్టారుకి, ఒక అద్భుత అనుభవంగా వారి హృదయాంతరాలాలలో

నుండి సాయినామావళి రావడం, మనస్సు వారి స్మరణలో రంగరించగా మానసిక పూజ దానికి అదే జరుగుతుంది అని తెలుపుతుంది. "వెంకయ్యస్వామి పూజావిధానం" పుస్తకం లో కూడా ఉన్న, ఆ దివ్యనామావళిని రోజూ వారి దివ్యలీలల వివరణ కలుపుకొని స్మరిస్తుష్టే మనకు కూడా మానసిక పూజ జరుగుతుంది అని శ్రీ సర్ అనుభవం తెలుపుతుంది.

## సజీవపూజ జరగడానికి శ్రీ సర్ సూచించిన మార్గం:

పూజ కొన్నాళ్ళు చేయగా సామాన్యంగా మనకు జరిగేది యాంత్రికమైన పూజ. సజీవపూజ జరగడానికి శ్రీ సర్ సూచించిన మార్గం: ఒక 108 పేజీల పుస్తకం పెట్టుకొని, పేజి కి ఒక నామం చొప్పున రాసుకొని, ఆ పేజీలో ఆ నామానికి సంబంధిచిన సాయి, స్వామి లీలలను వ్రాసుకోమని చెప్పేవారు. ఉదాహరణకు సర్వ సమర్థ శ్రీ స్వామినాధాయ నమః పేజీ లో రోసిరెడ్డిగారి కుమారుడు బండి ఎద్దులతో సహా 40 అడుగుల లోయలో పడకముందే, స్వామి చిటి తోడ పై పెట్టి ఆశిర్వదిమ్చి రక్షించడం, సాయిలీలమృతంలో ఉపసానిబాబా కు యోగసాధనలో కలగిన అవాంతరం వల్ల కల్గిన అనారోగ్యాన్ని నివారించి వారి సన్నిధిలో ఉండేట్లు చేయటం మొ || నవి వ్రాసుకోవచ్చు. శ్రీ సర్ ఒక లెటర్ లో "సద్గురువు ప్రసాదించిన ఒక్క అనుభాన్ని కూడా స్మరించకుండా చేసే పూజ పూజే కాదు" అంటారు.

సద్గురువు మనకు చేసిన మేలును హృదయగతం చేసుకొని, స్మరించి వారి స్మరణతో చేసే పూజ మనం సమర్పించగలిగిన ఉత్తమోత్తమ పుష్పమని, అది మన మనస్సును వారి పరంచేయగల మానసిక పూజకు దారితీస్తుంది అని తెలుపుతారు. శ్రీ మాస్టారు ఆదివారం మొ|| సెలవరోజుల్లో ఉదయం 8 గం|| నుండి 1 గం|| వరకు చేసే కాలగతి తెలియని పూజ, శ్రీ సార్ పరవశంతో 20 సం|| పైగా స్వామి సన్నిధిలో పరవశంతో చేసే పూజ, ఇది ఎంతటి ఉత్తమమార్గమో మనకు తెలుపుతుంది.

## విశ్వగురు పూజ :

సద్గురువు భౌతిక స్వరూపంలోనే కాక, విశ్వరూపం లోను ప్రకటం అవుతున్నారని శ్రీ మాస్టారి, సాయి, స్వామి జీవిత చరిత్రలు, భోదలు తెలుపుతాయి. పూజాఫలాన్ని అనుభవగతం చేసుకోవటానికి పూజలో వివిధ నామాలతో స్తుతించి, మననం చేసుకొనే విశ్వరూపపూజకు కుడా శంశిద్ధం కావాలని శ్రీ సార్, మాస్టారి భోదలు తెలుపుతాయి. శ్రీ మాస్టారి భోదామృతంలో వివరించినట్లు "త్రికరణసుద్ధి లోపం వల్ల మన పూజలో సత్వర, సత్ఫలితాలు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

రావటం లేదు" అంటారు. మనకు త్రికరణసుద్ధి లోపం ఎక్కడ ? అంటే రోజూ పూజలో "పృది: వ్యాపస్తేజోవాయురాకాశ శ్వరూపాయనమః", "పంచభూతాత్మ స్వరూపాయనమః " అని స్తోత్రం చేస్తాము కాని రోజులో ఎన్ని మార్లు నీరుత్రాగినా గురుప్రసాదం అయిన తీర్ధం అని గుర్తువుంటుందా? అలానే గాలిని ఆస్వదిస్థూ, భూమిపై నడుస్తూ ఆకాసంలో (కాళీస్థలం లో) ఉంటూ ఇన్ని రూపాలలో మనతోనూ, మనలోనూ ఉన్నారన్న గుర్తు ఎప్పుడైనా వస్తుందా ? అని అడుగు తారు.

అలానే "త్వమేవ మాతాచ, పితా త్వమేవ" అని చదువు తాము, కాని "నల్లును చంపాలి అంటే ఆలోచించ వచ్చు కాని సాటి వారిని నిందించటం, తప్పు లెంచటం, అప్పుడప్పుడు భాధ పెట్టడం లోనూ వెనకాడము. మరి త్రికరణ సుద్ధి ఎలా నిలుపుకుమ్టున్నాము ?" అను మాస్టారి భోదామృతంలో అడుగుతారు. మన చుట్టూ ఉండే భార్య, పిల్లలు, తల్లిదండ్రులు, స్నేహితులు, సహా ఉద్యోగులు మొ || అందరి రూపాలలో విశ్వగురువే ఈ జగన్నాటకాన్ని నడిపిస్తుంటే, మన ధర్మ బద్ధ ఆటపాటలతో మిమ్ము మెప్పింప వలననే రీతి ప్రవర్తిస్తున్నమా ? విశ్వప్రేరణాధికారుడు, సర్వప్రేరణాదికారుడు, అని పూజలో నిత్యం చెదివేనామాలను గుర్తు తెచ్చుకొని మన హృదయాలలో సాటి వారి హృదయాలలో గల్ప రేపుకోకుండా (మనసు రొచ్చు చేసుకోకుండా) ఉంటున్నామా ? అని అడుగు తారు.

అయితే ఈ రీతి సజీవమైన పూజ చేసుకోవటానికి కాని, ఆ స్మరణ దృఢం కావటంతో దైనందిన ఆచరణలో విశ్వగురుపూజ చేయటానికి కానీ మన జీవిత విధానం ఏ రీతి ఉండాలో, తీసుకోవలసిన జాగ్రత్తలేమిటో శ్రీ సర్ ఆచరణ తెలుపుతుంది.

## సార్ ఆచరించి చూపిన పూజ :

శ్రీ సర్ స్వామి సమాధి మందిరంలో 1982 నుండి ఉదయం 2 గం|| లకు పూజ చేసేవారు. పూజ చేసేటప్పుడు ఎంతో పరవసంతో, శ్రీ స్వామిని పూజ, ప్రార్ధన చేసే వారు. శరీర స్పృహ, బాహ్య స్పృహ ఉండేది కాదంటే అతిశయోక్తి లేదు. సర్ పూజ సమాయం తెలియ కుండా చేసే వారు. సమయం అయ్యాక ఇతర సేవకులు కర్టెన్ లాగితే సర్ పూజ ముగించేవారు. అలా జరగటానికి శ్రీ సార్ తీసుకొనే జాగ్రత్తలు ఎన్నో. అవి శ్రీ సర్ కు సహజమే అయినా, పూజలో ఎప్పుడో కాని పరవశం రాని మనకు, సజీవపూజ చేయటం అలవాటు లేని మనకు, తప్పక తెలుసుకొని ఆచరించవలసినవి.







శ్రీ షిర్డీ సాయిబాబా   శ్రీ భరద్వాజ మాష్టర్   శ్రీ సుబ్బరామయ్య గారు   శ్రీ వెంకయ్యస్వామి   శ్రీ దర్గాస్వామి

"యుక్తాహారవిహారస్య" అన్న రీతి ఉదయం 1 గం|| కు లేవవలసిన కారణంగా, ఎవరు వచ్చినా మరి ఏది అయినా సరే, శ్రీ స్వామి పూజను ఎరుకతో చేయుటకు రాత్రి 6 గం కు అన్నం తినటం, 9 గం కు నిద్రకు ఉపక్రమించడం చేసేవారు.

రాత్రి తినటంలో ఏ కొద్ది ఎక్కువ అయినా శరీరతత్వానికి పడనిది తిన్నా, శరిరం ఉదయం లెవగానే బద్ధకంగా ఉన్నా, సహకరించక సజీవమైన పూజ జరగదు. అందుకు శ్రీ స్వామి సూచించిన ఆహారనియమ పాలనతోపాటు శరీరతత్వానికి సరిపడే పదార్ధం, తగినంతే, జిహ్వ చాపల్యానికి తావివ్వక చివరి వరకూ తీసుకొంటూ సాగటం శ్రీ సార్ శ్రధ్ధను తెలుపుతుంది. మన ఆచరణను ప్రశ్నిస్తుంది.

శ్రీ స్వామి సేవలోకాని, ఇతరత్రా కాని, రాగ, ద్వేషాలకు, విమర్శలకు, తావివ్వగానే శ్రీ స్వామి హెచ్చరించే వారని శ్రీ సర్ చెప్పే వారు. అలాంటి పరిస్థితులలో స్వామిసేవ స్వీకరించరు అని సర్ చెప్పిన సంఘటనలు: ఒకరికి కాలు విరిగేతే ఆ విషయం చెప్పిన వారికి (వారి చేదుకే జరిగింది అనే భావంతో) షాక్ హేండ్ ఇచ్చిన రోజు స్వామి 1 గం || కు అలారం కొట్టకుండా చేసి తెలుపుతారు. అలానే మరో సన్నివేసంలో స్వామి పూజకువెళ్ళే ముందు ధుని సవరిస్తుంటే సర్ కాళ్ళ రెంటికి చురక అంటేలాచేస్తారు. స్వామిస్మరణ లో తేడా వస్తే ఆరతికి కర్పూరం అందదు, సమయానికి వింజామర కనపడదు అని శ్రీ సర్ చెప్పారు. అలా ఎన్నో సంవత్సరాలు, ఎంతో శ్రద్ధగా జీవన విధానాన్ని సవరిమ్చుకొంటూ అభ్యాసం చేయటం వల్లనే, సజీవ పూజ, పరవశం కలిగే పూజ సాధ్యం అని గుర్తించి ప్రయత్నిమ్చాలి.

ఇలా ఒక్క సంవత్సరం పైగా పూజ చేయగా దర్గా స్వామి సమాధి మందిరంలోకి రానిచ్చారు అని సార్ ను పూజకు రానవసరం లేదన్నారు. అది అది నిజం కాదని, తన తప్పు అందులో ఏమీ లేదని తెలిసినా సార్ ఏమీ బాధపడకుండటం శ్రీ సర్ మానసిక పూజ కు మచ్చుతునక. శ్రీ స్వామి సేవను మరెన్నో విధాలుగా కొనసాగించారు. ఇచ్చట నిజమైన పూజ మన అంతరంగం లోని గురుసేవ అని గుర్తించి, వారికి ప్రీతి కలిగేటట్లు, ద్వేషాలకు, అసంతృప్తి కి తావివ్వక విశ్వగురు సేవలో ఎరుకతో నడవటమే అని ఆచరించి చూపుతూ, నిజమైన గురుపూజ ఏమిటో బోధించారు.

అన్ని రూపాలలో సద్గురువే ఉన్నారు ఉన్నది మానసిక భావన చేయటంలో తృప్తిపడక కార్య రూపేణ ఆచరణలో జీవించారు. భక్తుల ఆశ్రయానికి సాయిమాస్టర్ నిలయం కట్టించడం, అనాధ శరణాలయం,


బ్రహ్మంగారిమఠం పునరుద్ధరణ చేసి సత్సంగం జరిపించడం, ఎందరో ఆశ్రితులకు మార్గం చూపి వారిని స్వామి పై ఆధారపడి దివ్యనుభావాలు పొంది గురుభక్తిలో  స్థిర పరచటం, సాయి మాస్టర్ విద్యాలయం ద్వారా  పేద విద్యార్ధులకు ఉచిత విద్య అందించటం చేసారు.  విశ్వగురుని సేవించటం కార్యరూపేణా చేసే పూజ అని శ్రీ సర్ చెప్పడమే కాక శ్రీ సర్ జివితాచారణలో ముఖ్య భోధ అని గుర్తించాలి.

మనకు భగవంతుడు ఇచ్చిన పనిని ఆయన ను మెప్పించేలా ఆ యన ప్రితిక్రై, వారు కోరినట్లు ధర్మబద్ధం గా క్షుణ్ణంగా చేయటం కుడా నిజమైన పూజ అని సర్ చేసి, చెప్పారు. చేఇమ్చారు కుడా.విద్యార్ధులకు చదువు, గృహస్తులకు విద్యుక్త ధర్మం, గృహస్థ విధులు మొ || నవి శ్రీ సర్ లేటర్లు వాచా భోధ అనుభవాల ద్వారా నడిపించటం చేసి ఎందరో ఆచరించేటట్లులు చేసారు. సాయి శివకు లెటర్ ల ద్వారా చదువు పై ఉన్న భావం మార్చి పుజాగా చేఇంచడం, వేణుగోపాల్ గారికి వారి సంగత్యం లెటర్స్ ద్వారా ఆఫీసులో ధర్మ భద్ధం గా ఎలా ఉండాలో తెలిపి నడిపించడం మిలటరీ స్వామికి స్వామి సన్నిధిలో ఎన్నో కష్టాలకు ఓర్చి ఉమ్డెందుకు ప్రోత్సహించి, సహకరించి ధ్యానం చెస్తూ సరిరం వదిలే దివ్య స్థితి లో నిలపడం శ్రీ సర్ విశ్వ గురు పూజకు వివరణ.

స్వామి ప్రసాదించిన, తనకు, ఇతరులకు జరిగిన అనుభవాలను అన్నింటిని మననం చేసుకొంటూ హృదయగత చేసుకుని జీవించారు. "గురుస్తుతి" పుస్తకం తో అందరికి అందించి "గురు ప్రసాదమైన అనుభవాలు రెడీ రికనర్ గా ఉంచుకోవాలి" అని చేప్పారు. ఇది గుర్తుంచకుంటే  వారి దివ్య స్థితి మెరుగుపడుతుందని గుర్తించాలి.

ఈ విధంగా సజీవమైన, త్రికరణశుద్ధితో  కూడిన, పూజ నిత్యం చేసుకోగల బుద్ధిని, శ్రద్ధను మనందరికీ అలవడేలా నడిపించ మని ప్రార్ధిస్తూ

-సాయి.



00:08:35



## శ్రీ సార్ లెటర్స్:

### పూజ ప్రముఖ్యం చెబుతూ చేసుకోమని శ్రీ సార్ సందేశం :

గొలగమూడి

17-6-1997

పూజ్యగురు బందు శ్రీ నాగేశ్వరరావు మాష్టారు గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు. అంతా క్షేమము. మీరు యావన్ మందిశ్రీ సాయి మాష్టర్ దయవల్ల క్షేమమని ఆశిస్తాను.

కాలము ఎంత త్వరగా నడిచి వెళుతుందో మనమంత త్వరగా మృత్యువును సమీపిస్తున్నామన్న సత్యం మనందరమూ గుర్తించకున్న పరిమ సత్యం. అందుకే చివటం అమ్మ "పొద్దు గూకుతుంది చెయ్యి చాచండరా" అనే వారు. దమ్మపేట వాసులు ఎంతో అదృష్టవంతులు. ఆమాత్రం నిత్య సత్సంగాలు జరుపుకోగలుగుతున్నారు. మీరు అందులో భాగస్వాములు కావటం.దిరి మీ అదృష్టం, సాయి బాబు పక్ష పత్రిక ఆరాధనాంజలి 97 సం||

నిష్కామ కర్మకు మాష్టారుగారి ఆసిడ్ టెస్టు అన్న వ్యాసం అందరికి చదివి ఆచరించేందుకు సహకరించ మనవి.

మన అగ్ని హెూతంలో నిత్యం:

1 సాంబ్రాణి సమర్పించడం చాలా ముఖ్యం, శ్రీ స్వామి వారు "అయ్యా గుండంలో గంటెడు సాంబ్రాణి నిత్యం వేసుకుంటే లెక్క సరిపోద్ది" అని పదే పదే చెప్పేవారు. గనుక మేము నిత్యం సాంబ్రాణి సమర్పిస్తాము.

2 సాయినాథుడు అగ్నిరూపంలో ఉన్నారనే భావన ముఖ్యం వారికి నివేదన సమర్పించేటప్పుడు ఆ పదార్థాలన్నీ విస్తరలో పెట్టి సమర్పించడము ముఖ్యమం. మనం ఆహారం ఎలా తీసుకుంటామో, అలాగే వారికి నివేదించాలని మాస్టరుగారు చెప్పేవారు. విస్తరిలేకుండా మనం భోంచేయుము గదా, గనుక అలా విస్తరిలో పెట్టి అగ్ని హెూత్రంలో సమర్పిస్తే మంచిది.

3. పారాయణతో మాత్రమే తృప్తి చెందక నిత్యంపూజ చేసుకునే విధానం కూడా సత్సంగీయులకు అలవాటు చేయమనవి. మొదట అష్టోత్తరం తరువాత షోడషోవచార పూజ అలవాటు చేయండి. నేను పూజంటే అంగీకరించకుండేవాడను. మాష్టారు నాచేత పూజ చేయించేటట్లు ఉత్సాహపరచి దాని గొప్పదనం వివరించారు. అది మొదలు చేసుకొనే వాణ్ణి. ఉత్తమ పుణ్యా కర్మలలో దేవ, ద్విజ, గురు, ప్రాజ్ఞ పూజనం చెప్పబడింది. ఆ పూజ మానసిక, వాచిక, కాయక పూజగా ఉంటుంది. కనీసం కాయక పూజైనా చేస్తుంటే ఆవతలి మొట్టు ఎక్కుతారు.

మన కాలాన్ని నిర్వినియోగం చేసుకునే సద్బుద్ధిని సాయినాథుడు మనందరికి ప్రసాదించాలని ప్రార్థిస్తూ,

మీ

సుబ్బరామయ్య

**ఓమ్**

## త్రికరణ శుద్ధి లోపం

మానవులకు త్రికరణ శుద్ధి లోపించింది సుబ్బరామయ్యా . ఎంత చిత్రమో చూడు. రోజుకు ఎన్ని మార్లయిన అష్టోత్తరం చేస్తాము. కానీ ఆ విధంగా

ఎప్పుడయినా చింతన చేశామో? బహిరంతరములందు వ్యాపించి యున్నావు. మా హృదయంలో ఉన్నావు. ప్రాణవాయువు, ప్రాణ చలనమూ నీవే నీవులేని తానే లేదు. సర్వకాల సర్వావస్తల యందు ఉన్నావు అన్నాము. కానీ కాలము వృధా చేయకుండా తీరిక సమయంలలో నైనా భగవంతుని ఈ గుణాలను చింతన చేస్తున్నామా? మనం త్రాగే నీరు భగవంతుడు ప్రసాదించినదే గదా? అంతకంటే తీర్థమేమున్నది. అంతకంటే పవిత్రమైన దేముంది. ఈ విషయమెప్పుడైనా గమనించి చింతన చేశామా? ప్రాణవాయువు భగవంతుడే, ప్రాణచలనమూ భగవంతుడే. ఆ దృష్టితో శ్వాసను ఎప్పుడైనా గమవించామా? పృధివి, ఆపస్సు, తేజస్సు, వాయువు, ఆకాశము నీవేనని అష్టోత్తరంలో చెపుతున్నాము. ఆపస్సంటే నీరు కదా! ఆ నీటితో ఎన్నోమార్లు స్నానం చేస్తూ కూడా భగవంతుడే నా శరీరానికి స్వస్థత చేకూర్చేందుకు ఈ నీటి రూపంలో నాకు సహకరిస్తున్నాడు అని ఎప్పుడైనా తలచామా? దేహస్త పృథివి ఆపస్సు, తేజో, వాయు రాకాశ స్వరూపాయ నమః అంటున్నాము. ఆ పంచభూతములు భగవంతుడే. ఈ దేహాన్ని ఆడించే శక్తి భగవంతుడే గదా? పైవిధంగా ఎప్పుడైనా చింతనే చేస్తున్నామా? ఇదింతా త్రికరణ శుద్ధి లోపం కాదా? పై విధంగా తీరిక వేళల్లోనైనా ఆలోచన శ్రవంతిలో కొట్టుకొని పోకుండా పై విధంగా చింతన చేస్తుంటే బేధమనే అడ్డు గోడ తొలుగుతుంది. సాయికృప కొంతవరకైనా పొందగలుగుతాము. అని విరమించారు.

## పూజకు సమయ పాలన ప్రాముఖ్యత గూర్చి శ్రీ సార్ సూచన:

గొలగమూడి

21-01-1000

పూజ్యగురు బందు శ్రీమతి నాగమణి గారికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా కలుగవలనని ప్రార్థిస్తూ పెనల సుబ్బరామయ్య వ్రాయడం.

మన మనస్సు బాగుండక పోయేందుకు ఒకటే కారణం. అది బాగా వంటపడితే తిరుగులేని రామబాణంగా మన మనస్సు నిరంతరం సాయి చెంతన ఉంటుంది. అదేమిటంటే

మాస్టరుగారు అంటారు:-“సాయి నిరంతరం మనవైపు చూస్తుంటే మనమెక్కడో ఆలోచిస్తూ పరధ్యానంలో ఉండడం అపచారం గదా? ఈ కఠోర సత్యం వంట పడితే ఇక చీకు చింతలకు తావేలేదు.”


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మాష్టారు మరొకమాట అంటారు :- "నీవు నిరంతరం మృతువుకు దగ్గరవుతున్నావని ఎప్పుడైనా గుర్తించే?" అనేవారు. ఈ రెండు విషయాలువంట పడితే చింతకు తావే లేదు. మీ కుమారుని ఆక్సిడెంట్ అప్పుడు మీరు గాని మీ కుమారుడు గానీ ఆ క్షణంలో సాయిని పిలువలేదు గదా? వారే మనను ఆదుకున్నారు. అంటే వారు నిరంతరం మనవైపు చూస్తున్నారని మాట. మనమే ఆయనవైపు చూడకుండా వేరే అనవసరమైన ఆలోచనలలో ఉన్నామన్న మాలు. మన ఆలోచనల వలన ఏమి వరుగుతుంది. కాలం వృధా అవడం తప్ప ఏమీ లేదు. మీ కుప్ప తగుల పెట్టేటప్పుడు కూడా సాయి చూస్తూనే ఉన్నారు. కానీ దాన్ని ఆపలేదు. అది మన మంచికే అలా జరుగనిచ్చారు. ఆ పని చేసిన వారిపై ద్వేష భావం వహించడం, కొందరిని అనుమానించడం అంతా కూడా సాయిని మరచి మన ప్రయత్నాలలో ఉండడమే అవుతుంది. అది మన మంచికే సాయి జరిపారు. అదొక్కటే మనకు శ్రేయోదాయకం. 25 సవర్ల బంగారం మా సొమ్మును మా మామగారి ఇంట్లో ఉంచితే దొంగలెత్తుకు పోయారు. నాకేమీ అనిపించలా, సగం శని పోయింది. జీవితాంతం వాటిని మనమెక్కడ సంరక్షించగలము అనిపించింది. గనుక మీరు మనసు పాడు చేసుకోవద్దు. ఆ వద్దు వెత మనకేమైంది. మృత్యువుకు దగ్గర కాకుండా పోయామా? మనసు పాడు చేసుకొని మన శ్వాసలు సాయిపరం చేసే పని మానివేస్తున్నాము. ఆయన నిరంతరం మనవైపు చూస్తున్నాడు. అనే విషయం మరచి పోతున్నాము. ఆ ఎరుకతో జీవించే పయత్నించాలి, అదే ఆనందానికి మార్గం అన్య చింతలన్నీ పతనం అవుతాయి. సాధనంతా మనో నాశనానికైతే ఇలాంటి భావాల వలన మనస్సు పెరుగుతుందట. ఇచ్చిన ఈ సదవకాశం సద్వినియోగం చేసుకుందాం. పిడక లేరుకునే పనికి స్వస్తి చెబుదాం. సాయినాథుని కరుణా రసాన్ని మననం చేసుకుందాం. మృతువుకు దగ్గరవుతున్నామని అను క్షణం గుర్తుంచుకుందాం. సత్సంగీయులందిరిని అడిగినట్లు చెప్ప ప్రార్థన.

**ఓమ్**

పట్టుదల, విశ్వాసము, ఓర్పు ఒకేసారి రావు. నిత్యం నిద్రకుపకరించే ముందు విధిగా ఆనాడు మనం చేసిన కార్యక్రమ మందలి తప్పు ఒప్పులను సమీక్షించుకోవాలి. ఒక 5 నిమిషాలు మనస్సులో విధిగా గుర్తు తెచ్చుకొని మనం తప్పు చేసిన తోట హృదయపూర్వకంగా తీవ్రంగా సాయినాథునికి క్షమాపణ చెప్పుకుంటూ తిరిగి అలాంటి పొరపాటు జరుగకుండా జాగ్రత్తపడే ప్రయత్నం చేస్తూ ఉంటే క్రమంగా అలవడుతుంది. ఎన్నో జన్మలుగా వచ్చిన సంస్కారాలు గదా! ఇప్పటి మన ప్రయత్నం ఎంత గట్టిగా ఉంటే అంత బాగా









ఆయా దుర్గుణాలు పోయి సద్గుణాలు అలవడుతాయి. “వాచా శూరత్వం కాదు. కార్య శూరత్వం చూపు” అని పూజ్యపాదులు మాస్టరుగారు నన్నవేవారు. భగవంతునికి ఇచ్చిన కాలం మన సొంత పనులకు వాడుకోకుండా ముందుకు సాగండి.

నమస్తే

పె. సుబ్బరామయ్య

## పూజలో సంకల్పం -మనసుకు కావలసిన preparation గూర్చి శ్రీ సార్ సూచన :

ఓమ్

ఓం గురుదేవ భరద్వాజాయ నమః

పూజకు మొందు ఈ క్రింది విధముగా మనసులో భావన చేయవలెను.

ఈ చరాచర విశ్వమంతా సర్వ వ్యాపక చైతన్య శక్తియైన విష్ణువు యొక్క ఆజ్ఞానుసారం ఆ చైతన్యంతో నుండి (మనసులో నుండి బావములు వచ్చినట్లు, నీటిలో నుండి బుడగలు ఏర్పడినట్లు) కల్పాలు, మన్వంతరాలు, యుగాలు దగ్గర నుండి ధ్యానించే క్షణం వరకు వున్న కాలము ద్వీపాంతరములు మండి మన స్వగృహం వరకూ ఉన్న ప్రదేశాలు ఆయన సంకల్పం వలన ఏర్పడ్డాయని వీటన్నింటినిలోనూ, అన్ని రూపాలలోనూ ఆ చైతన్యము ఉన్నదని మనలోనూ ఆ కారణంగా వ్యాపించియున్న ఆ చైతను మొనకు ప్రసన్నమై సాక్షాత్కరించడానికై మనం ధ్యానించి పూజిస్తున్నామని గుర్తు చేసేదిగా ఉంటుంది.

సంకల్పము:- మనం మొదట పూజకు కూర్చొని బాబా పటంవైపు చూసి మనసులో బాబా చరిత్రలో వాడా సకలదేవతలు తన రూపమేనని, ఉదా: రాముడుగా డాక్టరుకు, పాండురంగడుగా, ఒకామెకు దత్తాత్రేయుడిగా దర్శనమిచ్చిన సంఘటనలు తలుచుకొని, తరువాత ఇతర మహాత్ములందరూ బాబా తానేనని తెలియపరిచిన అనుభవాలు గుర్తు చేసుకొని, తరువాత పంచభూతములు వారి ప్రతిరూపం కాబట్టి వారి ఆధీనంలో ఉంటాయని బాబా తెలియపరచిన అనుభవాలు మంటలు ధునిలో పైకెగురుతుంటే “దిగు, దిగు” అడని దింపుట. వర్షమును “ఆగు, ఆగు” అని ఆపుట. వీటిని తలుచుకొని తరువాత గంగావరి తీర్థములు ఆయన పాదమలలోనే ప్రవహించుట చివరికు



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

జడపదార్ధములయిన చిత్రపటములు విగ్రహములు బాబా చైతన్య రూపములే అనే అనుభవములు తలుచుకొని ఈ విధంగా చూస్తే అందరి దేవతలలో, అందరి మహాత్ములలో ఏ దైవశక్తి ( చైతన్యశక్తి) ఆ చైతన్యశక్తి యైన దైవమే అన్ని జీవుల రూపములలో పంచభూతములలో ఈ విశ్వములో అన్ని వస్తువులు పదార్ధములు, వ్యక్తుల రూపాలలో వ్యాపించి, కాలములో కూడ ఉన్నదని ఆ పరమాత్మ చైతనమే చివరకు మన రూపములో కూడా ఉన్నదని ఇట్లా విశ్వమంతా మనలోను, మన బయట అంతా అన్నింటా వ్యాపించియున్న చైతన్య శక్తియే మనకు ఈ సత్యమును తెలియపరచుటకు శ్రీసాయిగా అవతరించినారు. అటువంటి విశ్వచైతన్యమైయిన శ్రీసాయిని పటం రూపంలో పూజిస్తున్నాము. ఖచ్చితంగా చైతన్య రూపంలో మన ఎదుటే ఉన్నారు. అని దృఢంగా భావించుకోవాలి. మనలో కూడా ఆ చైతన్యం రూపంగా సాయిబాబా ఉన్నా మనం గుర్తించ లేక పోవుచున్నాము. ఈ గుర్తింపు పొందుటకు మనలోను విశ్వమంతటా నిండియున్న దైవస్వరూపమైన సాయిని దర్శించుటకు ఈ పూజ చేయుచున్నాము అని భావన చెయ్యాలి.

ఇదే సంకల్పము యొక్క అర్ధము, ఇది నిలుపుకొని శ్రద్ధగా ఉపచారములు, అంగపూజ, నామావళి అర్ధంతో సహా చేసుకోవాలి.

1 గంట నామ జపం చేస్తే కాలు నొప్పి, వాపు తగ్గాయంటే ఎంత చిత్రమో చూడండి. నిత్యం 10 నిమిషాలు ఏమి ఖర్మ కనీసం 1గంట చేస్తే ఈ జన్మ సార్ధకమవుతుంది గదా! ఇన్ని సిరి సంపదలు, మంచి ఆరోగ్యం ప్రసాదించి నందుకు భగవంతునకు కృతజ్ఞతా భావంతో వారి ఋణం తీర్చుకోగలుగు తారు. మనసులో వేరే ఆలోచనలు రాకుండా నామంగాని పారాయణ గాని చేస్తుండండి. మనసులో ఆలోచనలు ఎందుకు వస్తాయి. ఆయా విషయాల ఆశ వల్ల, ఆశ కాకుంటే ద్వేషం వల్ల, అదీ కాకుంటే ఆయా విషయాల పట్ల మన మనో భావాలు సరిగా లేనందువల్ల వస్తాయి.

విశ్వమంతా అంటే అన్నింటిలో అంతటా ఆ భగవంతుడే ఉన్నాడు. మన అజ్ఞానంతో వివరంగా తోస్తూ రాగ, ద్వేష, అసూయలు పెంచుకుంటున్నాము. వాటిని విడనాడి సాయి కృప పొందడమే మన ధ్యేయము, అని పదే పదే మనస్సుకు బుద్ధి చెప్పాలి. సంసారంలో గానీ, పొరుగువారితో గానీ, మన స్నేహితులతో గానీ మానసికంగా సంబంధం తెంచుకుని జీవిస్తుంటే సాయి దయ కలుగుతుంది. విశ్వాసం కల్గుతుంది. అసలు రాగ, ద్వేష అసూయలు విడనాడి లేకుంటే గురువు యుండు. విశ్వాస మేముంటుంది? బిందె పట్టుకోవాలంటే మన చేతికుండే జిడ్డుపోతే నీళ్ళ

బిందె ఎత్తగలము. చేతికి బోలుడు జిడ్డు వుంటే బిందె జారిపోదా? కనక రాగ, ద్వేష అసూయాది భావాలు విడనాడి వారి స్మరణకు ఎక్కువకాలం కేటాయిస్తుంటే మనకు కావలసింది వారే చూస్తూ వుంటారు. మనకు ఏది అవసరమో అది వారు చూస్తారు. కానీ మనం కోరిందల్లా కాదు. మనకు అన్నం, గుడ్డ, ఆరోగ్యం ఉండాలి. తక్కిన ప్రాపంచిక విషయాలలో సంబందం లేకుండా ఉండాలి.

## శ్రీ సార్ మాటల్లో పూజా విధానం :

గొలగమూడి

30-04-2004

పూజ్య రవికుమార్ గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు.

యాంత్రికము లాంఛన ప్రాయముగానీ పూజ చేయడం వివరించమన్నారు.

మీరు పూజ ఎలా చేస్తారో నాకు తెలియదు. నేను ఈ కింది విధంగా చేస్తాను.

1 మనస్పూర్తిగా పరమాత్మ యొక్క నిజస్థితిని స్మరించడం. నా యొక్క దౌర్భాగ్యపు స్థితిని చెప్పుకొని, నా ఆత్మస్థుడైన నీకు నాకేమి ఇవ్వాలో తెలియదా ప్రభూ- , పరమ కారుణ్యమూర్తివైన తమరు తమ దివ్య కరావలంబున మొసంగ నన్ను మీకు ప్రీతి పూర్వకముగా మీ పంచశీల సూత్రాన్ని ఆచరించేటటు చేయమని అర్థిస్తాను.

2 గణపతి పూజ:-

శుక్లాంబర ధరం విష్ణుం చతుర్భుజం ప్రసన్న వదనం ధ్యాయే సర్వవిఘ్నోపశాంతయే.

సర్వగణములకు (groups) అధిపతి మైన వాడు. సర్వము తానే యైన విష్ణువునే ప్రార్థిస్తున్నాము. ఈ కూడ సద్గురు స్థితిని వర్ణించే శ్లోకమే.

సద్గురువు రెండు స్థితులలో ఉండగలడు. (1)నిర్గుణ నిరాకార స్థితి (2) సగుణ సాకార స్థితి -ఇప్పుడే గణములకు అధిపతిగా వ్యవహరిస్తారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

3. షోడషోపచార పూజ:- వరుసగ అన్నీ ఉపచారాలు చేస్తూ అంగపూజ దగ్గర కొస్తాము.

తీర్థపాదాయ నమః- పాదౌ పూజయామి - తులసమ్మ మొదలగు అనేక మందికి కాశి వంటి పుణ్య క్షేత్రాలను క్షణంలో దర్శింపచేసిన లీలలు స్మరించడం.

బలయా నమః- జంఘే పూజయామి. ఎంతో బలవంతుడు - రోజడ్డి కుమారుని మామిడి కాయల బండి కొండచరియలో పడిపోతుంటే ఎద్దులు, బండి, మనిషికి దెబ్బతలగకుండా పట్టుకున్న ఘనుడు. అలానే అన్ని నామాలకు సంబందించిన లీలలు స్మరించడం మితాశనాయ నమ:- ఉదరం పూజయామి అంటాము.

వారు ఒక్కొక్క రోజు రేఖనిండా పోసిన గంటంతా త్రాగేసి వేళ్ళతో నాకేవారు. ఒక్కొక్క రోజు ఒకటి రెండు గుక్కలు త్రాగి మిగిలినదంతా గుండంలో గానీ నేల మీదగానీ పోసేవారు. ఏ రోజు ఎంత మితమో వారికే ఎరుక. నేనైతే రుచిగా ఉందని ఎంతైనా తినేస్తాను. నన్ను మితాశనుండి చేయమని హృదయపూర్వకంగా ప్రార్థించడం.

తర్వాత సదాసత్స్వరూపం అనే స్తోత్రం చదువుతాను

ఇందులో మొదటి శ్లోకం సదాసత్స్వరూపం చిదానంద కందం - ఎల్లప్పుడు నిర్గుణ నిరాకార రూపంలో ఆనందాన్ని అనుభవిస్తూ ఉంటావు. ఆ తర్వాత లైను జగత్ సంభవస్థాన సంహార హేతుం - సగుణరూపంలో సృష్టి, స్థితి, లయాలను చేస్తున్నావు - స్వభక్తేచ్ఛయా మనుషం దర్శయంతం భక్తులనుద్ధరించ భువిపై మనిషి రూపంలో అవతరించావు.

ఇచ్చట సద్గురుని నిజస్థితిని చెపుతున్నారు. సగుణ సాకారంలోను నిర్గుణ నిరాకారంలోను కూడా ఉండగలవాడే సద్గురువు.

శ్రీ భరద్వాజ మాస్టర్ చెప్పినట్లు ఇంటి గడపలో నన్న మనిషి ఏ విధంగా ఇంటి బయట. ఇంటిలోపలా కూడా కనబడుతుందో ఆవిధంగా సద్గురుడు అనుక్షణము రెండు స్థితులను అనుభవిస్తుంటారు. తర్వాత


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

భవద్వాంత విధ్వంసి మార్తాండ మీడ్యం - మనోవాగతీతం. భవము అనగా ప్రారబ్ధ కర్మలను ద్వంసం చేయుటకు సూర్యునితో సమానుడవు, ఒకప్పుడు నేను 15 రోజులనుండి రాత్రి పగలు నిద్ర ఆహారము లేకుండా బాధ పడుతున్నాను. నేను శ్రీ స్వామి వారి దగ్గర కెళితే ఇంట్లో వాళ్ళయినా నిద్రపోతారని నేను శ్రీ స్వామి వారి దగ్గర కెళ్ళగానే ఎనిమిది గంటలు ఘాడంగా నిదపోయాను.

అట్లా పదిహేను రోజులు నిద్రపోయాను. నా ప్రార్ధన లేకుండానే నా బాధ తొలగించారు. సూర్య దేవుని ప్రసన్నం చేసుకోవాలంటే ఎంత కష్టం , ఎన్ని కఠోరనియమాలు పాటించాలి. గనుక సూర్యదేవుడు శ్రీ స్వామి వారితో సాటి కాగలడా?

తర్వాత శ్లోకం: భవాం బోధి మగ్నార్ధితానాం జనానాం

ప్రారబ్ధము అనే సముద్రములో మునిగి పోవుచున్న జనుల నుద్ధరించి రక్షించుటకు అవతరించావు,

ఇతను కొద్దిరోజుల్లో చనిపోతాడని డాక్టర్లు తీర్మానించారు. అలాంటి వాడు శ్రీ స్వామి వారి సన్నిధికి చేరగానే తిరిగి ఆరోగ్యవంతుడై ఉద్యోగంలో చేరాడు. పద్మ అనే ఆమెను డాక్టర్లు ఏమీ చేయలేకపోయారు. అమె స్వామి సన్నిధికి రాగానే తిరిగి ఆరోగ్యవంతురాలైనది. ఇలాంటి లీలలు స్మరించడం.

సదానింబ వృక్షస్య మబలాధి వాసాత్..

తనదంటూ ఒక స్థిరనివాసంలేక గ్రామ గ్రామం తిరిగి భక్తుల బాధలు బాపేవాడు, గాలి వానలకు, ఎండ గాడ్పులకు అన్నాహారములకు ఎంతో నొచ్చేవారు.ఇలాంటి కఠిన దీక్షలు, కఠోర నియమ పాలన ఎందుకు చేశారు. మమ్ములనుద్ధరించుటకే, సర్వలోక సంరక్షణ కొరకే గదా. వారు చూపిన ఈ నియమపాలన కొద్దిగానైనా ఆచరించక వారి కృపకై దేబిరించుట ధర్మమేనా?

అనేకాశ్రు తాతర్క్య లీలా విలాసైః ...

ఏటిలో నీరు ఎదురు పారించినావు. కఠిన శిలను వెన్నగా మార్చినావు, ఆకు ఆకుకు పూతా పిందెలు సృష్టించివావు. ఎట్టి దివ్యలీలలు చేసియున్ సర్వమున్ భగవాన్ మాయ యటంచు చాటినావు. సైగలతోడ బిక్షాన్న మర్దించినావు, నీప సేవకుని కెన్నో సేద్యపు పనులోనర్చి నావు - శవములు మోసినావు. ఇట్టి సాధారణత్వ మేమేంద్రైన చూడగలమే. నీవు చూపిన

సాధారణత్వ మిసుమంతయున్ లేక ఎన్ని జన్మలకైన నీ కృపపొందసాధ్యమా ప్రభూ.

శ్రీ స్వామీశ కృపానిదే ఆభిల నృణాం...

గురుదేవా! తమరు ఏకాంతంబున బ్రహ్మం బొక్కుచున్నారు. ఇది న్యాయమా ? కామ క్రోధ మద మచ్చరములు కాటు వేసెనయ్యా, ఘోరముగ కాటు వేసెనయ్యా .పిలచిన పలుకవు ఉలకవు కోపమా మాపైన నీ మాయయే గదా నీ మార్గమున అడ్డగించునది. నీ మాయ మపహరించ మనస్సు రాదా ప్రభూ. సర్వ సమర్ధుడవని అనంత కరుణానిధివని కొండంత బిరుదు వహించినావే, నీ బిరుదులేమాయే ప్రభూ – నీ విట్లు కాఠిన్యము వహించుటకు కారణమేమీ.

ప్రభూ.

నా పాపమే కారణమందువా? వే పాపిని, ఘోర పాపిని, గురు ద్రోహిని. నాకంటే పాపిలేడు. నీ కంటే పాప హరుడు లేడు. నను బ్రోచి కానవా ప్రభూ.

ఇంద్రియలోలుడన్, జిహ్వాచాపల్య శీలుడన్, స్త్రీ లోలుడన్ నను బ్రోచి కావకున్న దిక్కెవ్వరో ప్రభూ.

నా చాంపల్యంబులు బోద్రోలుకున్న నేవేమౌదునో ప్రభూ. కాలమంతయున్ వ్యర్ధమాయె. కాటికి కాళ్ళు చాపిన్ నీ కృప రాక నీ దయలేక నేనే మౌదునో ప్రభూ, అనంత కరుణతో మీరు చూసిన కృపియంతయున్ అడవి గాచిన వెన్నెల జేసితిన్, బూడిద బోసిన పన్నీరు చేసితిన్ నను గాంచి రక్షించుమా ప్రభూ, నా ప్రార్ధన లేకయే నీ దివ్య సన్నిధి కీడ్చినను దేర్భాగ్యును చేయుట ధర్మమా, ధర్మమూర్తి? నా పిలుపే అందదా నా ప్రార్ధనయే వినపడదా! నా వాక్కు మలినమాయె, నా మనసు మలినమాయె. నా చేతల్ మలినమాయె. నా పిలుపేల నినబడవయ్య. నా ఆత్మస్తుడవై నా సర్వయోచనలూ ఎరుగుచున్న నీకు ప్రత్యేకముగానే విన్నవించునదేమున్నది ప్రభూ, దయామయా కరుణతో ననుగావుమా ప్రభూ.

శరత్ సుధాంసు మప్రతిమ ప్రకాశం .-

ఆ శ్లోకాలన్నీ చదివి అష్టోత్తరంలో అన్నీ నామాలు చదువుతాను.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ భరద్వాజ మాష్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

మొదటినామం - సర్వ సమర్ధ సద్గురు శ్రీ స్వామి నాథాయ నమః - నీ భక్తుని ప్రాణముల్ గాన వృషభవాజంబునే ఫణముగా వొడ్డిన మహానుబావ. నీ భక్తుని ప్రాణముల్ గాన చెదలు రూపము దాల్చితివి శ్రీ సద్గురు రాయా, నీ ఆర్తుని కన్నీరు బాప బుద్ధి కుశలత నొసంగిన బుద్ధావతార. అనంతకోటి భక్తులను గాచు నీ దయ నాపై చూపవే ప్రభూ. కోరను నిన్ను భోగభాగ్యముల్ సిరి సంపదల్ కోరను నీ దివ్య కరావలంబున మొసంగినన్ కురుణ గానవే ప్రభూ.

ఇదే విధంగా నామాలన్నీ నెమ్మదిగా చెప్పుతూ పోయేది. మధ్యలో ఏ నామానికి సంబందించిన లీలలు మనకు తోస్తే వాటిని మననం చేసేది. ఉదాహరణకు:

అరిషడ్వర్గ వినాశకాయ నమః – నీ అంకిత భక్తులెందరికో మాట మాత్రముననే అరిషడ్వర్గములు తుడిచి పెట్టినానె - అల పోలి రెడ్డి, రోసిరెడ్డి, తులసమ్మ, వక్కెమ్మ, నరసమ్మలన్ గాచి రక్షించినావె, వారి గురు భక్తియున్ సేవా నిరతియున్, ధర్మ నిరతియున్ ఇసుమంత నాకనుగ్రహించి బ్రోవవే వరదా.

సర్వలోక సాక్షిణే నమః - విశ్వ సాక్షివి గదా ప్రభూ.

నా హృదయస్తుడవైయున్న నీకు నా హృదయగత భావాలు తెలియదా. నీ దివ్య కరావలంబున మొసంగి నను నీ శుభ్రమార్గంబున నడిపించుమా ప్రభూ. నీ పంచశీల సూత్రమంబును నీకు ప్రీతి పూర్వకముగా అచరించునట్లు చేయగదే తండ్రీ.

( సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురు సేవ దీనినే పంచ శీల సూత్రమన్నాను)

ఇదే విధంగా ఇంకే నామాలకైనా అర్థం తెలుసుకొని ఆ నామాలకు సంబంధించిన లీలలు స్మరిస్తూ పూజ చేస్తుంటే యాంత్రికము లాంచన ప్రాయము అయిన పూజ పోయి సజీవమైన పూజ చేయడం జరుగుతుంది. ఆ మహనీయుడు విశ్వ చైతన్యంతో తాదాత్మ్యం చెందియున్నారు. మనపై అనంత కరుణతో మనస్వరూపము దాల్చి మన మధ్య తిరిగినారు. నేటికీ సర్వవ్యాపిగా ఉంటూ కోరిన వారికి కోరిన చోటనే అనుభవమిస్తున్నారు. గనుక మనం వారి స్థితిని, శక్తి సామర్థ్యాలను అనుమానించకుండా ప్రార్థన పూజ చేస్తుంటే వారి కృప మాత్రమేగాక వారి భౌతిక దర్శనం పొందుచున్న

ధన్యాత్ములున్నారు. అదేమిటి స్వామి అంటే వాళ్ళుండే దాన్ని బట్టాయ్యా మన ముండేది అన్నారు.

గనుక నిత్యం ఒకే టైంలో పూజ చేస్తుండి, బందు మిత్రులు మన తీరికలేని పనులు మనను అపద సమయంలో అదుకోలేవు. ఆదుకునే నాథుడు - శ్రీస్వామి వారొక్కరే ననేది బాగా గుర్తు పెట్టుకో, మరుపే మరణమన్నారు.

నమస్కారములతో

పెసల సుబ్బరామయ్య

## గృహస్థుకు ఆచరణలో ఉండవలసిన గురుపూజ శ్రీ సార్ సూచిస్తున్నారు

05-05-2004

**Om**

Dear Sir

శ్రీస్వామి వారి ఆశీస్సులు సదా మిమ్ము వెన్నంటి కాపాడలని ప్రార్థిస్తూ పె. సుబ్బరామయ్య వ్రాయడం.

మా గురువు గారు పూజ్య శ్రీ ఆచార్య భరద్వాజగారు, వీరిని ప్రపంచమంతా ఎరిగిన వారే, మా ఇంట్లోని ఈతి భాదలు వారికి చెప్పుకుంటే వారనే వారు - పూజలో త్వమేవ మాతా చ పితా త్వమేవ  బంధుశ్చ సఖా త్వమేవ, త్వమేవ సర్వం మమ దేవ దేవ" అని మనం ఎన్ని మార్లు పూజ చేస్తే అన్ని మార్లు చెపుతాము. కానీ శోకం అర్థం ఆచరించము - ఆ శ్లోకం ఏమి చెబుతుంది. నీవే నాతల్లిని, తండ్రివి, నీవే నా బంధువులు, స్నేహితులు భార్యా బిడ్డలు సర్వులూ సర్వము నీవే మరి ఆయన పటాన్ని శ్రద్ధగా పూజిస్తాము, నైవేద్యం పెడతాము. మన భార్యాబిడ్డలు, బంధు మిత్రులు, మాతా పితరుల రూపాలలో ఆయన మన ఎదురుగా ఉంటే వాళ్ళంతా ఆ పరమాత్మయేనని గుర్తించి శ్రద్ధా భక్తులతో సేవించము గదా! మరి మనకు వారి కృప ఎలా కలుగుతుంది అని చెప్పేవారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గృహస్తుగా మనం మన బాధ్యతలు చక్కగా నెరవేర్చాలి. భర్త అంటే భరించు వాడు అని అర్థం - భార్యాబిడ్డలు, తల్లి దండ్రులను భరించు వాడు అని గదా అర్థం. ఇష్టం. అయిష్టం లేకుండా జీవించడమే భగవంతుడు అమిత ప్రీతి కల్గించే పూజ, ఈ ఇష్టం, అయిష్టం ఎందుకు కలుగుతున్నాయి? ఆశ వల్ల కల్గుతున్నాయి. ఆశ అంటే కోటీశ్వరుడు కావాలనే కోరిక గదా అనుకోబాకండి. ఇది ఇలా ఉంటే బాగుంటుంది అని ఆశించడమే ఆశ. అది అలా జరుగకుంటే నిరాశ.

భగవంతుడు మనలను ఎలా ఉంచితే అలా ఉండడం నేర్చుకుని అలా ఉంటుంటే భగవంతునకు ఎంతో ప్రీతి కల్గుతుంటుంది. భర్తగా మనం మన బాధ్యత నిర్వహించాలి. ఇది ఇట్లాగే జరగాలి అని అనుకోవడం తప్పు. జీవుల ప్రారబ్ధం అనుసరించి అని ప్రాప్తిస్తాయి. అంతేగానీ మనం కేవలం అష్టోత్తరం చడివినంత మాత్రాన మనం కోరినట్లు అంతా భగవంతుడు జరుపుతారా? గనుక ఇది ఇట్లా జరిగితే మంచిది, బాగుంటుంది, అనే పద్ధతి విరమించి కగవంతుడు మనకు ప్రాసాదించిన దానిని శక్తి వంచన లేకుండా పనిచేసి భగవంతుని మెప్పించడమేఆశ  లేకుండా పోవడమంటే, “ఆశ పోతే అంతా పోతుండాయ్యా” అన్నారు. శ్రీ వెంకయ్య స్వామి వారు.

నేను బి.యస్.సి చదివాక ఉద్యోగం రాలేదు. రైలు కట్ట మీద గ్యాంగీ పని చేస్తానని పోతే అది రాలేదు. అనేక పయత్నాలు చేశాను, అనేక చోట్ల వీలు కాలేదు. కత్తి తీసుకొని కట్టెలు కొట్టుకొచ్చేవాడిని. కనీసం నెలకు 50/- కట్టెలు ఇంట్లోకి కావాలి. ఆ యాభై రూపాయలు మా తల్లిగారికి మిగిలించిన వాడినౌతానని తలచాను. నేను తినే అన్నానికి కొంత న్యాయం చేకూర్చగలనని తలచి తొమ్మిది నెలలు అలా కఠోరంగా కట్టెలు కొట్టాను. ఆ తర్వాత భగివంతుడు నేననుకొన్న పనులు కాకుండా అన్ ట్రయిన్డ్ టీచరు పని ఇచ్చారు. నెలకు వంద రూపాయలకు ఆపని చేశాను. కష్టమే ఆ పని. ఆ జీతం - వాళ్ళచ్చేది - అంతే భగవంతుడిచ్చిన పని దాంతో సంతోషించి పిల్లలకు బాగా చదువు చెప్పాలి అనేదే ధ్యేయమైంది. ఎందుకు? భగవంతుడిచ్చిన పని ఆయన మెచ్చుకొలేటట్లు చేయాలి అని నా భావన.



Om

గొలగమూడి
20-5-07

Dear Siva!

నీ వెంత గొప్ప సెంటిమెంట్
వైనా [illegible] ఇష్టుడవే. ఏలాగైనా
నాకు Dear Siva వే. ఈశ్వర విశ్వాసము
తో ఆ పరమాత్మ యొక్క కృప వస్తే.
దానితో మనోతత్వము ద్వారా యజ్ఞము
లన్నియు. మన వంటి ఆ విశిష్ట విభు
ని యజ్ఞములని సమిధలము. యజ్ఞ
ములలో వాడే సమిధ లన్నియు చాలా
పరిశుద్ధమైనవిగా ఉండాలి. అప్పుడే అవి
యజ్ఞములలో ఉత్తమంగా ఉపయోగ
పడతాయి. పరిశుద్ధంగా ఉండుట మంటే
భగవంతుని ఆజ్ఞను పాదము పూర్వకంగా
ఆచరించడం.

మన ధర్మ శాస్త్రములా అంటుం ఆజ్ఞలే
దీనిని సాయి నాథుడు Brief చేసి
[illegible]
[illegible]
[illegible].

మన మందరము ఎవరి అక్షరానికు
[illegible]
[illegible] చాలి అప్పుడు మనము విశిష్ట
విభునికి చేతిలో సమిధ మవుతాము.
నీవు బ్రహ్మచర్యాశ్రమంలో ఉన్నావు. అష్ట
విధ బ్రహ్మచర్యాన్ని ఆచరించడం. బ్రహ్మచర్య
నికి ఆహారము గొప్ప సహకారి. దానికి [illegible]
[illegible], [illegible]. పరిసరములు గొప్ప సహ
కారాలు. మనం [illegible] చెడ్డ వారి నివద

తి వేంటాడి. ఎంత స్నేహితుడైతే ఏది
అడగ పాండురంగని చెప్పే చెప్పుకోగలము స్వామి పెద్దలు.

నిద్ర లేస్తూనే పాస్ కు వెళ్ళవచ్చు మొద
టి టైం భగవంతుని స్మరణము వినియోగించు
స్నానపానాదులు తీర్చుకుని. పదార్థాల నైవేద్యం
ప్రత్యేకం పూజ చేసుకోగా: పూజలో భగవంతు
డు ఎంత గొప్పవాడో బాగా భావన చేయాలి.
ప్రతి అంశాన్ని తీసుకొని ఆలోచించి అంశాన్ని
సృష్టించిన పరమాత్మకు మనం మనస్ఫూర్తి
గాను ఎంత గొప్ప పూజ్య భావం కలిగి
న్నామో తెలిపేదే పూజ.
ఒక చిత్రకారుడు తీసుకుంటే -యం
ము తుంచి పరిమాణంలో గారి పల కొనావరం
రం ప్రయత్నం చేసి ఆరంభంలా పాస్తుండు
లాగ చిత్రకారులు, శిల్పకారులు ప్రతి
ఫలిస్తున్నారు. రత్న కళాకారులా ఆవి
ఎంత బడి (పువవాసు) జీవకళలుగా విస్మయం
పొందుతారు. ఇలాంటి ఎంత చిత్ర లేపాటు
అలాగే కీర్తుల ఘంటసాల బాగా
చిత్రంగా ఉంటుంది. ఇలాంటి చిత్ర విచి
త్రమైన విషయాలు సృష్టి చేసిన పరమాత్మ
ను వారి శక్తి సామర్థ్యాలను తలంచినపు
సార్ధకి హృదయాలలో పూజ్య భావము
కలిగి ఉండును. ఇదే పూజ. రోజు కొం
తం చాన్ని రోజూ చేయించినా ఇదే పూజ ఉండేదలు
లాంఛనప్రాయము గాని పూజ. శ్రీ స్వామి వారి
ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్ధిస్తూ మాష్టారు. సుబ్బరామయ్య

## శ్రీ సర్ సన్నిధి లో విశేషాలు: సాయి శివ డైరీ నుండి 6 అక్టోబర్ 2004 న

అన్నయ్య కోసం సార్ ఎప్పుడూ తినే రవ్వలో 1/4 వంతు మాత్రమే తింటున్నారు. "సాయికి చెబుతున్నాను. నేను చేయొచ్చు" అని అలా చేస్తున్నారట. అలాగే ఎండు ద్రాక్ష తినటం మానేశారు. అటుకులు మానేశారు. పంచదార ఇప్పుడు అర స్పూనే వేసుకుంటున్నారట. (ఇదివరకు బాగా ఎక్కువగా తినేవారు) బాగా బలహీనమైన, సన్నబడినా తినట్లేదు.

అలాగే బాగా నామస్మరణ చేయమని చెప్పి అలా చెప్పటానికి ముందునుండీ సార్ బాగా చేయటం (పడక్కుర్చీలో కూర్చుని) తరువాత కొన్ని రోజులకు గోధుమలు తీసి ప్రక్కన పెడుతూ నామస్మరణ చేయమని చెప్పి, సార్ కూడా కిలో గోధుమలు కొని చేయటం. ధ్యానం రోజు ఆలోచనలు రాకుండా కూర్చుని వచ్చినవి రాసుకొమ్మని మాకు చెప్పడానికి ముందునుండి చేసి చెప్పడం (అంతకు మునుపు సార్ సాయంత్రం హారతికి వచ్చేవారు. తరువాత నుండి 6:00 నుండి 7:00 వరకు తప్పకుండ ధ్యానం చేస్తున్నారు.



## గురుపూజ – శ్రీ సుబ్బరామయ్య సర్ తో నగేష్ అనుభవాలు

శ్రీ గురుభ్యోన్నమః

గురుదేవులు శ్రీ సుబ్బరామయ్య సర్ ఎవ్వరినీ తమ పాదాలకు నమస్కారం చేయనిచ్చేవారు కాదు. కొంతమందికైతే చాలా కోపంతో వద్దని చెప్పేవారు . ఇంకొంతమందికైతే, వారు నమస్కరించాటానికి ప్రయత్నిస్తే, సర్ కూడా వారికి వంగి నమస్కారం చేయబోవటం చూసి వారు హడలిపోయి వెళ్ళిపోయేవారు . ఇలాంటి పరిస్థితులలో ఒకసారి దమ్మపేట వెంకట్ ( వెంకటేశ్వరరావు) సర్ పాదాలకు నమస్కరించి వెళ్ళటం చూసి నేను ఆశ్చర్య పోయాను. సర్ కూడా అలా చేయవద్దని వద్దని అతనికి చెప్పలేదు . నేను సందిగ్దంలో పడ్డాను. నేను మాత్రం పాదాలకు నమస్కారం పెట్టలేదు . మా బృందంలో కూడా ఎవరూ సాహసించలేదు.

వేరొక సందర్బంలో ఒక డాక్టర్ ఫ్యామిలీ వచ్చినప్పుడు వారు సర్ తో "మాకు ఒక మంచి ఫోటో పూజించుకోవటానికి కావాలి" అని చెప్పి చాలా ఫోటోలు తీసుకున్నారు. వారు ఎప్పటినుంచో సర్ ఫోటోకు పూజచేసుకున్తున్నారంట. ఇంకా మంచి ఫోటో కోసం చాలా దర్జాగా అడిగి మరీ, నచ్చినన్ని ఫోటోలు తీసుకున్నారు . ఇదంతా చూస్తున్న నాకు ఉక్రోషం వచ్చింది . సర్ తో అన్నాను "మీరు నాకు ఫోటోకు ఒప్పుకోరు వారికి మాత్రం వప్పుకున్నార" ని . సర్ అన్నారు - "నువ్వు ఇప్పటికే చాలా ఫోటోలు తీసుకున్నావు కదా! ఇంకా చాలవా ?" . గొలగమూడి లో సర్ తమ పాదాలను తాకనివ్వరు కాని , ఆ డాక్టర్ ఫ్యామిలీ ప్రతిరోజూ ఇంట్లో సర్ ఫోటోకు పూజ కూడా చేసుకుంటున్నారు, అది కూడా సర్ కు చెప్పి మరీ .. " సర్ ను పూజించు కోవటానికి" కి మాకు అప్పటికి ఇంకా పరిపక్వత రాలేదేమో !

కాలక్రమంలో సర్ నుంచి అద్బుతమైన , ఆశ్చర్యకరమైన అనుభవాలు కలుగుతుండటం వలన సహజంగానే సర్ కు పాద నమస్కారం చేయడం మొదలుపెట్టాను . సర్ ఎప్పుడూ వద్దని చెప్పలేదు . సర్ చేయి పైకెత్తి ఆశీస్సులు కూడా ఇచ్చేవారు .

ఒకరోజు చాలామంది సర్ దర్శనం కోసం వచ్చారు . కాని ఆ టైంలో సర్ రెస్ట్ తీసుకుంటున్నారు అందువల్ల వీలుకాక వెనుదిరిగి వెళ్ళిపోయారు . ఎక్కడో చదివాను – "ఇతరులచేత గురువుకు నమస్కరింప చేయటం కుడా గురుసేవలో భాగమ"ని. సర్ మేలుకొన్న తరువాత , సర్ కు ఈ విషయం చెప్పి పర్మిషన్ అడిగాను . సర్ ఇలా చెప్పారు : "అలా ఐతే అందరిని ఒకేసారి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

రమ్మను ఒక్కొక్కరు ఐతే నాకు ఇబ్బందిగా ఉంటుంది" అన్నారు . సర్ పర్మిషన్ ఇచ్చిన వెంటనే వారికోసం వెళ్లి చుస్తే చాలామంది వెళ్ళిపోయారు . నేను నిరాశ పడ్డాను . దానికి బదులుగా అంతమందిని పిలిచి సర్ కు గురుపూజ చేసుకోవటానికి , దానికోసం అందరికీ ఆహ్వానించడానికి అనుమతి అడిగాను . సర్ దానికి పర్మిషన్ ఇచ్చారు . అమ్మగారి ( సుబ్బరామయ్య సర్ వారి భార్య ) అనుమతి కూడా దొరికింది . మా గ్రూప్ లో ఉన్న ప్రసాద్, గ్రూప్ లీడర్ వేణుగోపాల్ సర్ , సాయి , హైదరాబాద్ వెంకటేశ్వరరావు , వెంకటేశ్వర్లు ,శివరత్నం, హెడ్-మాస్టర్ కోటి, శేషుకృష్ణ , కిషోర్ లు చాలా ఆనందం , ఉత్సాహం తో వైభవంగా ఏర్పాట్లుకు పూనుకున్నారు . అతిధులు భక్తితో సర్ పాదములకు పూజ, సర్ కు శాలువలతో సత్కారాలు చేసారు . సాయి శివ అందరితో నామజపం చేయించారు. సర్ కు 12-09-2015 న మొదటిగా శ్రీ సర్ కు భౌతికంగా గురుపూజ మా ఊహకు అందనంత బాగా జరిగింది. మా పూజను, సత్కారాన్ని స్వీకరించి , అందరి పాదనమస్కారాలను ప్రేమతో అనుమతించారు .

సర్ కు పూజ సమర్పణ తరువాత హారతి ఇచ్చాము . వెంటనే ప్రసాద్, సుబ్బరామయ్య సర్ తో మేము మరుసటి సంవత్సరం కూడా ఇలానే జరుపుకుంటామని అడిగాడు. ఇంక ప్రతి సంవత్సరం కొనసాగించాలని నేను కూడా జత కలిసాను . సర్ మరుసటి సంవత్సరం కూడానా!! అని సమ్మతిగా నవ్వారు .. అలా మొదలైన సర్ గురుపూజ ప్రతి సంవత్సరం జరుగుతూ వస్తుంది . ఇప్పుడు శ్రీ సర్ కు ( సమాధి కి ) రుద్రాభిషేకం కూడా జరుగుతుంది .

ఫోటోలకు , విగ్రహాలకు సులభంగా పూజ చెయ్యవచ్చు . కాని అతి సామాన్యమైన మనిషి రూపంలో మన ఎదురుగా కనిపిస్తుంటే దేవుడని , గురువని ఎలా పూజ చేయగలం ? మొదటిగా దానికి వారి కృప కావాలి. వారి లీలలు అనుభవానికి రావాలి, అవి బలపడాలి, విశ్వాసం నిలవాలి. సందేహాలు, భయం పోవాలి . అసలు సర్ నమస్కారానికే ఒప్పుకోరే .. మరి పూజ ఎలా చేయడం ? సమర్పణ బుద్ధితో పూజ చెయ్యటానికి విశ్వాసం కావాలి. విశ్వాసం ఎప్పుడూ ఒకేలా స్థిరంగా ఉండదు ( నాలాంటి వారికి ). సర్ కూడా మనలాగే శారీరక బాధ పడుతుంటే ఈ శరీరం లో ఉన్న భగవంతుడు అన్న భావం ఎలా స్థిరంగా ఉంటుంది ? నేను మాత్రం చాలా సార్లు సర్ మహిమలను చెక్ చేసాను . అన్నిసార్లు నిరూపణ అయ్యాయి . ఒకసారి సర్ నాతో డైరెక్ట్ గానే అన్నారు .. "ఇప్పటికి ఎన్నిసార్లు నన్ను చెక్ చేసి ఉంటావు ? 40 , 50 సార్లు ?" అని . వెనువెంటనే ఒక అద్భుతం - నేను చేయకుండానే అర్జెంట్ గా చేయవలసిన ఒక చిన్న ప్రాజెక్ట్ కంప్లీట్ చేసేసి వుంది , గొలగమూడి లో నెట్ వర్క్ బాగాలేకపోవటం వల్ల అది నాకు చాలా టైం పడుతుంది. ఆ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ప్రాజెక్ట్ ఆ మధ్యాహ్నమే పూర్తి చేయాలని మా క్లయింట్ చెప్పారు. అది నేనే చేయాలి, కాని నేను చేయకుండానే కంప్లీట్ చేసి ఉంది.

సర్ కి సేవచేసుకునేందుకే మనకోసం "అనారోగ్యం అనే లీల" ప్రదర్శించారేమో అనిపిస్తుంది . మొదటిలో కష్టంగా నడిచేవారు. ఎటువంటి సేవను ఒప్పుకునేవారు కారు. కాని నా తపన వల్ల నెమ్మదిగా ఒప్పుకోవటం చేసేవారు . సర్ కు స్నానం చేయించడం, బాడీ లోషన్ రాయటం , మందులు పూయటం , ఒక్కోసారి తినిపించడం , పక్కబట్టలు సర్దటం అన్నీ సజీవమైన ఉపచారాలు ఒక్కక్కటి గా అనుగ్రహించేవారు .

అలాంటి సందర్భాలలో నాకు కొన్ని పుస్తకాలు దొరికేవి. అవి అచ్చం గురువుకు శిష్యులు ఎలా సేవచేయాలి అని తెలిపే పుస్తకాలు, ఇంకా సద్గురు శ్రీ శివానంద మూర్తి గారికి వారి శిష్యులు చేసిన గురుపూజలు గురించిన పుస్తకాలు . వాటిని కొన్ని అలానే అమలు పరిచే వాడిని, కొన్ని నేను ఎలాఐతే చేస్తున్నానో అలానే చేయాలని ఆ పుస్తకాల్లో ఉండేవి . ఆ టైం లో నేను ఎప్పుడూ పూజించని భరద్వాజ మాస్టర్ గారు కలలో కనిపించి ఒక విస్తరి లో భోజనం చూపించి తినమని సూచించారు. తిన్నతరువాత తాంబూలం ఇచ్చి ఆశీర్వదించారు . అది నాకు గురు అనుగ్రహంగా వచ్చిన ఆశీస్సులు అని ఇంకా ఉత్సాహాన్ని ఇచ్చింది . సర్ ఇంకా ఎక్కువగా అనుగ్రహిస్తూ నేను చేసే ఇడ్లీలు తినేవారు. అవి ఉప్పు లేకపోయినా అద్భుతమైన రుచిగా ఉండేవి. ఒకసారి అవితిన్న కిషోర్ ఎంత బాగున్నాయో అని ఆశ్చర్యపోయాడు . నాకంతా చిత్రంగా ఉండేది .

ఒకసారి ఏసుక్రీస్తు కు ఒక స్త్రీ చాలా ఖరీదయిన పెర్ఫ్యూమ్ ల తో పాదాలకు అభిషేకం చేస్తుంది . అది చూసిన ఒక వ్యక్తి ఆ డబ్బులతో చాలామంది పేదవారికి భోజనం పెట్టవచ్చుకదా , వృధా చేయటం ఎందుకు అంటాడు . అప్పుడు క్రీస్తు ఇలా బదులు ఇచ్చారు " పేదవారు ఎప్పుడూ ఉంటారు . కాని జీసస్ ఉండడు " అని . నేను ఈ విషయం సుబ్బరామయ్య సర్ కి చెప్పి అలా పూజ చేసుకోవటానికి అనుమతించమని ప్రార్ధించాను . సర్ "సరే" అన్నారు . చాలా ఆనందం గా అప్పుడు ఒక్కడినే అలా పూజ చేసుకున్నాను ..

సర్ దేవుడైతే కొబ్బరికాయ కూడా సమర్పించవచ్చు కదా. అందుకే సర్ కి ఒకసారి కొబ్బరికాయ ఇచ్చాను. సర్ దాన్ని తీసుకుని కళ్ళకు అద్దుకుని నీకు నచ్చిన దగ్గర కొట్టు అన్నారు . కాని నేను పిచ్చిపని చేసాను . ఆ కొబ్బరికాయ తీసుకెళ్ళి వెంకయ్యస్వామి గుడి దగ్గర కొట్టాను. తరువాత బుద్ధి వచ్చి సర్







శ్రీ షిర్డీ సాయిబాబా  శ్రీ భరద్వాజ మాస్టర్  శ్రీ సుబ్బరామయ్య గారు  శ్రీ వెంకయ్యస్వామి  శ్రీ దర్గాస్వామి

దేవుడుకదా మరి సర్ ఇంటి వద్దే కొబ్బరికాయ కొట్టవచ్చు కదా అని తలచాను . మళ్ళీ సారి ఆ తప్పు చేయకుండా సర్ కు కొబ్బరికాయ సమర్పించి , ఈ సారి సర్ ఇంటిముందే కొట్టాను .

"గురు దర్శనానికి వెళ్ళేటప్పుడు వట్టి చేతులతో వెళ్ళకూడదు" ని చదివాను. అప్పటినుంచి  బెంగుళూరు నుంచి వచ్చేటప్పుడే నెల్లూరు మార్కెట్ లో పువ్వులు కొనుక్కుని సర్ పాదాలపై పూజ గా వేసే వాడిని. వాటిలో కొన్ని సర్ తీసుకుని సరిగా కాలి వేళ్ళ మధ్యలో పెట్టుకునే వారు . సర్ నా పూజని అలా స్వీకరించేవారు . నగేష్ తెచ్చాడు కదా ఆ  అరటిపళ్ళు ఇవ్వు అని అమ్మగారిని  అడిగే వారంట- అమ్మగారు చెప్పారు .

శరీరంలో నడచే దేవుడే గురువని శంకరాచార్యులు చెప్తారు. "గురుస్సాక్షాత్ పరబ్రహ్మ" అని గురు గీత చెపుతుంది. సద్గురువు కు చేసే పూజ సకల సృష్టి కి చేసిన పూజ కంటే ఎక్కువ. అలాంటి గురువు శరీరం తో లభించటం, గురు పూజ చేసుకునే అదృష్టం ప్రసాదించటం మనందరి భాగ్యం.

### శిరీష (సాయి సుబ్రహ్మణ్యం భార్య) ఇలా చెబుతున్నారు:

మా ఇంట్లో సాయిబాబా పటానికి నమస్కారం చేసుకునేవాళ్ళం. భజనలు, మందిర దర్శనలతో పాటు సరదా కబుర్లు కూడా ఉండేవి. పెళ్లయిన తర్వాత మొట్టమొదటి సారి సుబ్బరామయ్య సర్ దర్శనం అయ్యింది. మావారు గొలగమూడి లోనే శ్రీ సుబ్బరామయ్య సార్ వద్ద ఉండాలి అనుకోవటం వల్ల మా కాపురం గొలగమూడిలో సార్ వాళ్ళింటి ప్రక్క పోర్షన్ లో ప్రారంభమైంది.  అప్పుడు మావారు నెల్లూర్ వెంకటాచలం లోని క్యూబా కాలేజీలో ప్రొఫెసర్ గా పనిచేస్తుండేవారు. గొలగమూడిలో జీవన విధానం నేను అనుకున్నట్టుగా లేదు. అంతేగాకుండా మా ఆయన ప్రతి ఒక్క విషయం సార్ తో చెప్పేవాళ్ళు. నాతో ఎక్కువ మాట్లాడే వారు కాదు. అందువల్ల సార్ మీద మంచి కన్నాభేద అభిప్రాయం ఉండేది. కానీ అమ్మగారితో (సార్ ధర్మపత్ని) బాగా మాట్లాడేదనిని. అమ్మగారు కూడా అన్నీ విషయాలు మాట్లాడేవారు.

ఒక సారి సర్ ను ఎదో అన్నానని మా ఆయన నన్ను అన్నారు. నాకు కోపం వచ్చి పెట్టె పట్టుకొని మా ఇంటికి వెళ్ళటానికి బయల్దేరాను.  మా ఆయన వెళ్ళద్దని కుడా అనలేదు. ఇంట్లోనే ఉన్నారు. రోడ్డుమీద వరకు వెళ్ళాను. బహుశా ధ్యానం చేసుకుంటున్న సార్ చిత్రంగా (ఇంట్లో వేసుకొనే) నిక్కరు తో వచ్చి నన్ను వెళ్లొద్దని ఇంటికి రమ్మన్నారు. నేను రానన్నాను. సాయి నిన్ను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

బాగా చూసుకునే పూచీ నాదీ అన్నారు. అప్పుడు నా మనసు కొంచెం శాంతించి సార్ తో వెనకకు వెళ్ళాను. తర్వాత సార్ ఎక్కడికైనా తీసుకువెళ్ళమని చెప్పడం, మేము ఎప్పుడైనా నెల్లూర్ కి వెళ్ళటం మొదలైంది. సార్ తరువాత మమ్మల్ని సినిమాకు కూడా పంపారు. పెళ్లి అయ్యాక సినిమహల్ లో మా ఆయనతో సినిమా చూడటం అదే మొదటిది. ఇపుడు వెనక్కి తిరిగి చూసుకుంటే అంతటి మహనీయుడు వచ్చి నన్ను పిలచిన విధానం చూస్తే సాధారణత్వానికి ప్రతిరూపమా అని అనిపిస్తుంది.

నా అసంతృప్తి అచ్చట ఇమడ లేకుండటం మా ఆయన సార్కు చెబితే శ్రీ సార్ ఇక్కడే ఇంట్లోనే ఉండి భాధ పడితే ఏమి అవుతుంది వెంకయ్య స్వామి వద్దకు వెళ్లి కాలాన్ని (ప్రతిరోజూ ఒకే సమయంలో) ఇస్తే కదా ? అని చెప్పారు. మా అత్తయ్యగారు కూడా తరచూ వెంకయ్యస్వామి గొప్ప భగవంతుడు అని చెప్పేవారు. అప్పుడు నేను వెంకయ్య స్వామి దగ్గరికి ఉదయం 10:30 AM కి వెళ్ళి ప్రదక్షిణలు చేసి ఇంటికి వచ్చేసరికి మధ్యాహ్న ఆరతి సమయం అయ్యేది. నేను వెంకయ్య స్వామి కోసం ప్రసాదాలు చేసి సాయిమాస్టర్ నిలయంలో ఆరతి సమయంలో నివేదించేదాన్ని. నేను శ్రీ వెంకయ్యస్వామి దగ్గర బాగా ప్రదక్షిణలు, నామస్మరణ చేసినట్లయితే సార్ తినాలి అనుకునే దాన్ని అలానే తినేవారు, సరిగా జరగనప్పుడు తినేవారు కాదు.

నేను వెంకయ్య స్వామి దగ్గరికి వెళ్ళినప్పుడు వెంకయ్య స్వామి తో "స్వామి మీరు దేవుడు కదా! నాకు గొలగమూడిలో ఉండటం ఇష్టం లేదు ఇక్కడ నుండి ఇంకొక చోటికి పంపించమని" చెప్పుకున్నాను. తరవాత కొన్ని వారాలకే శ్రీ సర్ మా ఆయనతో ఈ ప్రైవేటు కాలేజిలో ధర్మం పాటించడానికి compromise అవుతూ ఉన్డనక్కరలేదు. Postdoc అప్లై చేయి అని మా ఆయనకు చెప్పడం, ఫ్రాన్స్ పోస్ట్ డాక్టరేట్ వచ్చేట్లు చేయటం జరిగింది. వెంకయ్య స్వామి పంపించినట్లు వీసా ఒక్కరోజులో వచ్చేసింది.

ఫ్రాన్స్ కి వెళ్ళిన తర్వాత అక్కడ ప్రతి వారాంతము నందు వివిధ ప్రదేశాలకు వెళ్ళేవారము. ఫ్రాన్స్ లో మావారు వారం వారం సర్ కు ఫోన్ చేసేటప్పుడు అప్పుడప్పుడు నేను మాట్లాడే దానిని. ఫ్రాన్స్ లోనే నేను గర్భవతిని అయ్యాను. నార్మల్ డెలివరీ కు సార్ ఆస్సిసులు అడిగితె రోజూ నిర్ణీత కాలం లో ఆరతి ఇమ్మన్నారు. కొన్ని నెలల తర్వాత ఇండియాకి వచ్చిన తర్వాత ఆరతి, ప్రదక్షిణాలు చేయటం ఆగిపోయింది. పటాలకు పూల మాలలు కట్టే దానిని. కుట్టే సమయంలో కబుర్లు వచ్చేవి. ఈ విషయం మా

ఆయనకు కూడా తెలియదు. నాకు నార్మల్ డెలివరీ అవదేమో అని మా ఫ్రెండ్స్ చెప్పినదానిని బట్టి భయం. సిజేరియన్ అవుతుంది ఏమో అని విపరీత భయంగా ఉంది అని మా ఆయనకు చెప్పను. ఆయన సార్ కి నా విషయం చేప్పినప్పుడు సార్ "కబుర్లు చెబుతూ మాలలు కడితే ఏమి అవుతుంది ? ఓం నారాయణ –ఆది నారాయణ నామస్మరణ చేస్తూ ప్రదక్షిణాలు చేయమను" అని చెప్పారు. మా ఆయన ఆ విషయం చెప్పేసరికి ఎక్కడో రాజమండ్రి లో నేను చేసే పని సార్ కి ఎలా తెలిసిందా అని ఆశ్చర్యమేసింది. అదే శ్రీ సర్ తో నా మొదటి అనుభవం.

అక్టోబర్ 29 డెలివరీ డేట్. అక్టోబర్ 28 న భయమేసి సార్ కి ఫోన్ చేసి సర్ మీరు నా గూర్చి వెంకయ్య స్వామికి ప్రార్ధన చేసి టెంకాయ గుండంలో వేయండి సార్ అని చెప్పను. సార్ “నీవే వెంకయ్య స్వామిని పట్టుకోమ్మా.” అన్నారు. ఆ రోజు మా వారి తో ఈ విషయం చెబితే నీ భయం సర్ కూ చెప్పు చాలు అన్నారు. మరురోజు ఇంకా నెప్పులు రాక పోయే సరికి ఇంక సిజారియన్ అవవుతుమ్ది అని హాస్పిటల్ లో జాయిన్ అవ్వాలని చెప్పారు. నేను భయంతో వెంకయ్య స్వామికి అప్పుడు పటమ్ పెట్టుకొని 108 ప్రదక్షిణాలు చేసి మరలా భయంతో శ్రీ సార్ కు ఫోన్ చేసి భయంగా ఉంది సార్ అంటే "అంతా బాగుంటుంది లేమ్మా" అన్నారు. సార్ అన్నట్లే నాకు చాలా తక్కువ సమయంలో దాదాపు ఏమీ నొప్పులు లేకుండా సుఖ ప్రసవం అయ్యింది. మొట్టమొదట మా అమ్మాయికి వాళ్ళ నాన్న చేతగాని, సార్ చేతగాని ఏద్రైనా చెప్పిద్ధామని అనుకున్నాను. మా ఆయనతో మాట్లాడటం కుదరలేదు. సార్ తో మాట్లాడాను. అప్పుడు ఫోన్ లో సార్ మా అమ్మాయికి “ఓం నారాయణ ఆదినారాయణ” అనే మహా మంత్రాన్ని మూడు సార్లు చెప్పారు.

రెండో సారి గర్భం ధరించినప్పుడు తొమ్మిది నెలలు నిండినా ఏం నొప్పులూలేవు. తొమ్మిదో నెలలో ఒక రోజు సాయంత్రం డాక్టర్ దగ్గరికి వెళ్లితే ఆమె పరీక్షించి నీకు ఉమ్మ నీరు లేదు. అందువలన ఆపరేషన్ చేయాలి అని చెప్పి, బ్లడ్ రిపోర్ట్ చూడాలి అన్నారు. బాబా, స్వామి ఇలా చేసారు అనే కోపంతో వాళ్ళను తిట్టుకున్నాను, తరువాత ముందు బ్లడ్ రిపోర్ట్స్ తెచ్చుకుందాము అని హాస్పిటల్ కూ వెళ్ళాను. డాక్టర్ చూసి అడ్మిట్ అవ్వమన్నారు. మా అమ్మగారు బట్టలు తీసుకు వస్తామని చెప్పి ఇంటికి వెళ్లి సుమారు 30 నిమిషాలలో వచ్చేసరికి నాకు సుఖ ప్రసవం అయిపోయింది.

మాకు తెలిసిన వారికి 4 సంవత్సరాలు అయినా పిల్లలు పుట్టలేదు. వారు ప్రయత్నాలు ఎన్నో చేసారు. వారికి గొలగమూడి గురించి గుర్తు చేసి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అక్కడకు వెళ్ళి సుబ్బరామయ్య సార్ ని దర్శించుకో, ఆయన మహాత్ములు, వారిని దర్శించుకుంటే పాప కర్మ పోతుంది అని చెప్పాను. అప్పటి నుండి వారి భార్య అవధూత లీల పారాయణ ప్రారంభించింది. ఆ దంపతులు సార్ ని దర్శించుకుని సార్ తో చెప్పుకున్నారు. సార్ అంతా విని ఏమీ చెప్పలేదు. ఒక నెల తర్వాత ఆ అమ్మాయి బహిస్టూ కాలేదు. పరీక్ష చేయిస్తే కడుపులో గడ్డ ఉంది అని, దానిని తీసేయాలి లేకపోతే ప్రమాదం అన్నారు. కానీ ఆ అమ్మాయి నేను గొలగమూడి వెళ్ళి వచ్చాను అందువలన వెంకయ్యస్వామి నాకు బిడ్డనిస్తారు అని చెప్పి డాక్టర్ ఇచ్చిన మందులు కూడా వేసుకోలేదు. ఆమె విశ్వాసమే ఆమెకు రక్షయై శ్రీ వెంకయ్యస్వామి దయ వలన చక్కటి మగ పిల్లవాడు పుట్టాడు.

నేను అడగకనే శ్రీ సార్ చెంతకు చేర్చుకొని వారి గొప్పదనం ఎరుక పరచుకొని, రక్షణను ఇస్తూ, మావాళ్ళను కూడా ఆదుకుంటూ, మంచి మార్గంలో నడిపిస్తున్నందుకు ఎంతో కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

## నాగలక్ష్మి (ప్రసాద్ భార్య) ఇలా చెబుతున్నారు

నా పెళ్లి అయిన వారానికి నేను, నా భర్త కలసి గొలగమూడికి వెళ్ళాము. అక్కడ సుబ్బరామయ్య గారిని చూశాను. పెళ్లయిన కొత్తలో రెండు వారాలకి ఒక సారి గొలగమూడికి సార్ దగ్గరికి వెళ్లేవారము. అక్కడ సునీత, సునీత వాళ్ళ అక్క భారతి, శివరత్నం సార్ గురించి చెబుతూ ఉండటం వల్ల సారు గొప్పవారు అని అనుకున్నాను. అంతేగాకుండా సారు శ్రీ వెంకయ్య స్వామి దగ్గరికి వచ్చిన వాళ్ళకి అవసరానికి తగిన ఏర్పాట్లు చేయటం, సునీత, శివరత్నాన్ని చదివించడం, స్వార్థం లేకుండా పనులు చేయటం వీటన్నిటిని బట్టి సార్ గొప్పవారు అనిపించింది.

సారు ఒకసారి బెంగుళూరులో మందిరం దగ్గర ప్రదక్షిణలు చేయమన్నారు. నేను ప్రదక్షిణలు చేస్తున్నా మనసులో పిచ్చి పిచ్చి ఆలోచనలు వచ్చేవి. ఒకసారి గొలగమూడి కి వెళ్ళినప్పుడు సత్సంగమ్ లో సార్ చెబుతూ ప్రదక్షిణలు ఊరికే చేస్తే కాదు మనసులో ఏ ఆలోచనలు లేకుండా శ్రద్ధ పెట్టి చేయాలి. ఊరికే తిరగటం వలన ప్రయోజనం లేదని ఎవరికో చెపుతుంటే ఆ విషయం నాకే చెబుతున్నారేమోననిపించింది. నాకు బెంగుళూరులో గుడిలో ప్రదక్షిణాలు చేసినప్పుడు వచ్చిన ఆలోచనలు సార్ కి ఎలా తెలుసు అని అనిపించింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సార్ దగ్గరకు వెళ్లినప్పుడు సార్ తో నాకు ఉన్న శారీరిక ఇబ్బంది గురించి చెప్పాను. అప్పుడు సార్ 40 రోజులు దీక్ష - ఏడు రోజులకు ఒకసారి అవధూత లీల చరిత్ర పారాయణ, ఒంటి పూట భోజనం, ఎవరితోనూ అనవసర సంభాషణలు చేయకుండా అతి తక్కువగా మాట్లాడమని, ఖాళీ సమయంలో నామస్మరణ చేసుకుంటూ ఉండమని, వీలైనప్పుడు నామం వ్రాయమని, 108 ప్రదక్షిణలు ప్రతిరోజూ చేయమని చెప్పారు. వీలున్నప్పుడల్లా స్వామి దగ్గరికి రావాలి అని చెప్పారు. సార్ చెప్పినట్లే 40 రోజులు దీక్ష చేయగలిగాను. దీక్ష అయిన కొన్ని రోజుల తర్వాత గొలగమూడికి వెళ్ళినప్పుడు సార్ తో మాట్లాడుతున్నప్పుడు పెళ్లయి సంవత్సరం అయింది ఇంకా పిల్లలు కలగలేదు అని సార్ తో బాధగా చెప్పుకున్నాను. వెంటనే సార్ "ఎందుకమ్మా పిల్లలు? పిల్లలు పుడితే ఎన్ని బాధలో!" అని చెప్పుతుంటే ఎందుకు సార్ ఇలా చెపుతున్నారు అని అసహనానికి లోనయ్యాను. కానీ కొన్ని నెలల తరువాత నేను గర్భవతిని అయ్యాను. నాకు మగ పిల్లవాడు పుట్టాడు. నాకమర్థమైంది ఏమంటే, సార్ మనకు ఏదైనా కోరిక ఉంటే దాని మీద వ్యామోహం తీసేసి ఆ కోరికలను నెరవేరుస్తారు అని అనిపించింది.

నేను కడుపుతో ఉన్నప్పుడు సార్ "మీ భార్య భర్తలిద్దరూ రోజూ ఒకే టైమ్ లో ఒక అర్ధ గంటసేపు పారాయణ చేయ" మన్నారు. సార్ దయ వలన delivery ముందు రోజు దాకా ఆగకుండా జరిగింది. అంతేగాకుండా నా చేత దర్గా స్వామి "దైవం మానుష రూపేణ" పెద్ద పుస్తకం మొత్తం టైపు చేయించారు. అలా సార్ నాకు స్వామి సేవ చేసుకునే భాగ్యం కలిగించారు. ఒక సారి సార్ నాతో డెలివరీ అంటే సామాన్యమైన విషయం కాదు. ఆడవాళ్ళకు ఇంకొక జన్మ అని చెప్పారు. నాకు ప్రసవం అప్పుడు భయమేసింది delivery తర్వాత కానీ సార్ చెప్పిన మాటలు అర్ధం కాలేదు.

నాకు పిల్లవాడు పుట్టిన తరువాత పాలు రాలేదు. రెండు మూడు రోజుల తర్వాత పాలు వస్తాయి అని డాక్టర్ చెప్పింది. కానీ నాకు వస్తాయా రావా అనే అనుమానంతో భయమేసింది. మావారు ఆ సమయంలో సార్ దగ్గర ఉన్నప్పుడు సార్ కి పిల్లవాడి పాల సంగతి చెప్పి సార్ చేతితో తాకించిన విభూతి, దారం తీసుకు రమ్మని చెప్పాను. మా వారు ఆ విషయం సార్ కి చెపితే సార్ "మీ ఆవిడకి ఇప్పుడు నేను గుర్తుకు వచ్చానా?" అని నవ్వి విభూతి, దారం తాకి ఇచ్చారు. అదే సమయంలో గొలగమూడిలో ఒకతనికి ఆక్సిడెంట్ అయ్యి దెబ్బలు తగిలి పడిపోయడాని కొంతమంది భక్తులు సార్ కి చెప్పారు. ఆ విషయం ఏమిటో చూసి అవసరమైతే నెల్లూర్ హాస్పిటల్ లో చేర్పించు మీ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఆవిడకి అన్నీ బాగుంటాయి అని సార్ మా వారికి చెప్పారు. సార్ ఆశీర్వదించినట్లే నాకు పాలు పడ్డాయి.

2017 ఏప్రిల్ ఎనిమిదో తారీఖున గొలగమూడి శ్రీ సాయి మాస్టర్ విద్యాలయం ఆన్యువల్ day ఫంక్షన్ కి శివకుమార్ టీచర్ గారు కూడా వచ్చారు. ఆ రోజు సాయంత్రం సార్ కి పాద పూజ చేశాము. ఆ రోజు రాత్రి శివకుమారి టీచర్ గారు గుంటూర్ కి బస్సులో బయలుదేరారు. ఏప్రిల్ 9 వ తారీఖు తెల్లవారుఝామున బస్సులో కునుకు పట్టింది. అప్పుడు స్వప్నం వచ్చింది. ఆ స్వప్నంలో సార్ ని నాలుగు వైపులా పట్టుకుని ఎత్తి పూలు జల్లుతున్నట్లు వచ్చింది. గుంటూర్ లో ఇంటికి చేరుకున్న తర్వాత నాకు ఫోన్ చేసి ఆ విషయం చెప్పి, అంతకు ముందు ఒక మహనీయుడు సమాధి చెందే ముందర కూడా ఇలానే స్వప్నం వచ్చింది, కొన్ని రోజులకి సమాధి అయ్యారు అందువలన ఈ రోజు ఉదయం వచ్చిన కలను బట్టి సార్ త్వరలో సమాధి అవుతారని బాధ పడింది. ఆమెకు స్వప్నం వచ్చిన రెండు నెలల తర్వాత అంటే జూన్ 9 వ తారీకు 2017 న (జ్యేష్ట పౌర్ణమి శుక్రవారం) సార్ సమాధి అయ్యారు.

నేను అడగకనే శ్రీ సార్ చెంతకు చేర్చుకొని వారి గొప్పదనం ఎరుక పరచుకొని, రక్షణను ఇస్తూ, సత్సంగం ప్రసాదించినందుకు ఎంతో కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | | |
|---|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 | రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 | రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 | రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 | రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 | రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 | రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 | రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 | రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 | రూ॥ |
| 10 | శ్రీ మాస్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాస్టారు(1,2భాగములు)-శ్రీ మాస్టారి మంచిమాట) | 40 | రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 | రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 | రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 | రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 | రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 | రూ॥ |
| 16 | శ్రీ యల్లట్ల దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 | రూ॥ |
| 17 | శ్రీ వరోపా గారి జీవిత చరిత్ర | 2 | రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 | రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 | రూ॥ |
| 20 | శ్రీ నాంచిల్లిబాబా గారి దివ్యలీలలు | 7 | రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి అరతులు | 5 | రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్ల మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 | రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నచ్చి సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని బట్టి కదయ్యా మనముండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాస్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువ విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు గారు
22. శ్రీ మాస్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర